
హైదరాబాద్ వార్త



## ఛాదర్‌ఘాట్‌లో కుంగిన రోడ్డు

### గుంత చుట్టు బ్యారికేడ్ల ఏర్పాటు



చాదర్‌ఘాట్‌లో రోడ్డుపై గుంత ఏర్పడిన దృశ్యం

మలక్‌పేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: విజయవాడ జాతీయ రహదారి ఛాదర్‌ఘాట్ వద్ద ఒక్కసారిగా రోడ్డు కుంగిపోయి కొంతమేర గుంత ఏర్పడింది. శుక్రవారం జరిగిన అ సంఘటన ఛాదర్‌ఘాట్ ప్రాంతం ప్రజలు, వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసింది. విషయం తెలుసుకున్న మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు గుంత చుట్టు బ్యారికేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. గతంలో రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో డ్రైనేజి పైపులైన్ నిర్మాణం జరిగింది. ఆ పనులలో భాగంగా సరిగ్గా పూడ్చకపోవడంతో గుంత ఏర్పడి ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు.

## సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌పై వేటు

### హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్

సైదాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణను హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. మహిళా ఎస్ఐపై వేధింపులకు పాల్పడుతున్న ఆరోపణలతో సిఐ వంశీకృష్ణను ఉన్నతాధికారులు హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేసినట్లుగా తెలుస్తుంది. ఆరోపణలపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేస్తున్నట్లుగా సమాచారం. భవానినగర్ డిఐ శేఖర్‌రెడ్డికి సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## శాంతిభద్రల పరిరక్షణలో మీడియాపాత్ర కీలకం

### ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ 2023 డైరీ ఆవిష్కరణలో డిజిపి అంజనీకుమార్



ప్రెస్‌క్లబ్ డైరీ ఆవిష్కరిస్తున్న డిజిపి అంజనీకుమార్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలో మీడియాపాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ రూపొందించిన 2023 నూతన సంవత్సర డైరీని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు తమకు సహకరించాలని ఆయన సూచించారు. నూతన డైరీలో మీడియా సమాచారం రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, సంయుక్త కార్యదర్శులు రమేష్‌వైట్ల, చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ.రాజేష్‌తోపాటు ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు బి.గోపరాజు, రాఘవేందర్‌రెడ్డి, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ సమీపంలో కారు బీభత్సం



ప్రమాదానికి గురైన కారు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెఎన్‌టియూ సమీపంలో శుక్రవారం ఓ కారు భీభత్సం సృష్టించింది. కూకట్‌పల్లి జెఎన్‌టియు నుండి మాదాపూర్ వైపు వెళుతున్న టిఎస్ 04 ఈసీ 6399 కారు యజమాని విఎన్‌వి కిషోర్ తన కుమారుడు సాయి (14)ను ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో వదిలేందుకు బయలుదేరాడు. కారు వేగంగా వెళుతూ ప్రమాదానికి గురైంది. కారు అదుపుతప్పడంతో లోధా టౌన్‌షిప్ ముందుకి రాగా టైరు పగిలింది. దీంతో కారు ఆదుపుతప్పి బోల్తా కొట్టడంతో స్థానికంగా ఉన్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసును కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు యుట్యూబర్ అరెస్టు

అల్వాల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలుపై యూట్యూబర్‌ను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అల్వాల్‌లో అదుపులోకి తీసుకున్నారు. భూదేవినగర్‌లో నివసించే హమారా ప్రసాద్ వివిధ అంశాలుపై తన వ్యక్తిగత అభిప్రాయాలను రికార్డు చేసి తన యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేస్తూ ఉంటాడు. ఇటీవల ఆయన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌పై చేసిన వీడియో వివాదానికి కారణంగా మారింది. రాజ్యాంగ నిర్మాతను కించ పరిచే విధంగా వీడియో చేసినట్లు ఆయనపై ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలు సమయంలో హైదరాబాద్ పోలీసు కమీషనరేట్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు అల్వాల్ భూదేవినగర్‌లోని ప్రసాద్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు వచ్చారు. అయనను అదుపులోకి తీసుకుని వెళ్ళే సమయంలో ఫ్లాట్‌లోని సీసీ కెమెరాను టాస్క్‌ఫోర్స్ బృందంలోని ఓ వ్యక్తి గమనించడం జరిగింది. సీసీ కెమెరాను ఆఫ్ చేయడం లేదా తొలగించడానికి ప్రయత్నించాడు. ప్రసాద్‌తో పాటుగా కుటుంబ సభ్యులు అడ్డుకున్న విజువల్స్ సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయి. ఇదిలా ఉండగా ప్రసాద్ సోషల్ మీడియా వేదికగా చేసే అనేక వీడియోలు వివాదాస్పదంగా మారాయి.

## ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

మూసాపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఒక ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని చనిపోయిన సంఘటన శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలియజేసిన వివరాల ప్రకారం కూకట్‌పల్లిలోని బాలానగర్‌లో బాబులాల్ (58) నివాసం ఉంటున్నాడు. ఉదయం మెట్‌గూడలోని చర్చ్‌కి బయలుదేరిన సమయంలో ఆగి ఉన్న టిప్పర్‌ను వెనక నుంచి బలంగా ఢీకొనడం వలన తల పగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కు చేసిన టిప్పర్ టిఎస్08 యూజి0108 గల వాహనంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పిటీషన్‌లో కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## డెంటిస్ట్ కిడ్నాప్ కేసులో నిందితుడిపై పీడియాక్టు

నేరెడ్‌మెట్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: నగరంలో సంచలనం సృష్టించిన దంత వైద్య విద్యార్థిని వైశాలి కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన నవీన్ రెడ్డిపై పీడి యాక్టు నమోదు చేసినట్లు రాచకొండ పోలీస్ కమీషనర్ చౌహాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు నవీన్ రెడ్డిపై ఆదిబట్ల పోలీసుస్టేషన్‌లో 5కేసులు నమోదైనట్లు తెలిపారు. అతనిపై అధికారికంగా పీడి యాక్టు నమోదు చేయడం జరిగిందన్నారు. అతనితో పాటు మరో 40 మందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. వైశాలి ఫొటోలు మార్ఫింగ్ చేసి నకిలీ ఖాతాలతో వాటిని సామాజిక మాధ్యమాల్లో పంపినట్లు పేర్కొన్నారు. అమెరికా పెళ్ళి సంబంధం రావడంతో ఆమెకు నిశ్చితార్థం చేయడానికి పలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకు వైశాలిని కిడ్నాప్ చేసి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొని 36 మందితో ఉదయం 11:30గంలకు మూడు కార్లు, ఓ డీసీఎంతో ఆ యువతి ఉండే ఇంటికి చేరుకొని, ఇంటి వద్ద ఉన్న కార్లను పూర్తిగా ధ్వంసం చేసి, పాటు ఆ యువతి తల్లి దండ్రులపై సైతం దాడికి పాల్పడడం జరిగిందన్నారు.

# మందుల మాయాజాలం

- అనర్హులు ఫార్మాసిస్టులుగా చలామని
- ఒకే లైసెన్సుపై రెండు మూడు షాపులు
- జనరిక్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్లు
- అక్రమార్కులకు సహకరిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు
- అందినకాడికి దండుకుంటూ తనిఖీలకు స్వస్తి

**వ్యాధి నిర్ధారణలో ప్రమాణాలు పాటించని ల్యాబ్‌లు**

నగరంలో గల్లీకో ల్యాబ్ పుట్టుకొస్తూ ప్రమాణాలు పాటించడం లేదు. అర్హతలేని వారు సైతం విచ్చలవిడిగా అనధికారికంగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకొని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. రోగుల అనారోగ్య సమస్యలు, వారి ఆందోళనను సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండే కొంతమంది వైద్యులు సైతం కమీషన్ కోసం అనవసర పరీక్షలు సైతం చేయిస్తున్నారు. అలాగే ల్యాబ్‌లో ఒక్కోచోట ఒక్కో విధంగా నిర్ధారణ పరీక్షలకు రోగుల నుంచి నగదు వసూలు చేస్తున్నారు. వీరిని నియంత్రించేందుకు, పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

**కానరాని నిబంధనల అమలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఇష్టారాజ్యంగా మారింది. ముడుపులు చెల్లిస్తే అన్ని పనులు సవ్యంగా సాగిపోతాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకులు కొంతమంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు కల్పతరువుగా మారి పోయాయి. ప్రతివారం పర్యవేక్షణ, శాంపిల్స్ సేకరణ, రెన్యువల్, ఫార్మాసిస్టుల నియామకాలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదాయ వనరులుగా మారుతున్నాయి. నగరంలో 15వేలకు పైగా మందుల దుకాణాలు ఉండగా ఇక్కడ 20 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ప్రతి 100 మందుల దుకాణాలకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. అంటే నగరంలో సుమారు 150 మంది అవసరం. దీంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల చేతిలో ఎక్కువ మందుల దుకాణాలు ఉండటంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ల చేతిలో పైకం పడితే చాలు మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకుల నిర్వహణపై క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకులు, మందుల తాయారీ సంస్థల్లో ఎన్ని అవకతవకలు చోటు చేసుకుంటున్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మెడికల్ దుకాణం, బ్లడ్ బ్యాంకులు, మందుల తయారీ సంస్థలు ఏర్పాటు నుంచి, ప్రతివారం పర్యవేక్షణ, రెన్యువల్ అన్నీ వారే పర్య వేక్షించాల్సి ఉంటుంది. ఇదే వారికి కల్పతరువుగా మారింది. మెడికల్ దుకాణాల లైసెన్స్ పరిశీలించడం, మందుల శాంపిల్స్ ఏ మేరకు మందుల నిల్వ ఉంటుంది, మందుల గడువు, అమ్మకపు బిల్లు తదితర అంశాలను ఇన్స్‌స్పెక్టర్లు పరిశీలించాల్సి ఉంటుంది. కానీ గ్రేటర్ పరిధిలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వీటిని నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఉత్పత్తి సంస్థల్లో నాణ్యతా ప్రమాణాలపై అధికారులు తనిఖీలు చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఫార్మ సిస్టులకూ మందులను నిల్వ చేయడంపై శిక్షణ ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్టుల సమక్షంలోనే ముందులు విక్రయించాలి. కానీనగరంలో 50 శాతం మందులత దుకాణాల్లో ఫార్మసిస్టులు లేరని అధికార వర్గాలే అంటున్నాయి. అలాగే డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్, హెచ్1 మందులను అమ్మడానికి వీలు లేదు. ఆ మేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. బిల్లులత నిర్వహణ ఉండాలి. గడువు ముగిసిన మందులను షాపుల్లోల్లో ఉంచరాదు. డ్రగ్స్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు, ప్రభుత్వాసుపత్రుల్లో సరఫరా చేసే మందులను అమ్మకూడదు. కానీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల దందా, వారి కొరత కారణంగా చాలా మెడికల్ దుకాణాల్లో ఆ నిబంధనలు అమలు కావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.



ఆజమాయిషీచేసే డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీపీఏ) డీఐల నుంచి అందే పర్సంటేజీలతో తరిస్తుం ది. ఫలితంగా ప్రజారోగ్యాన్ని, భద్రతను గాలికొదిలేస్తున్నారం. మామూళ్ళు అందితే చాలు.. శాంపిళ్ళ సేకరణ, ధరల నియంత్రణ మనకు ఎందుకులే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారం. గ్రేటర్ పరిధిలో సుమారు 15వేలమెడికల్ దుకాణాలున్నా.. వాటిలో కొన్ని రెన్యువల్ చేయ కుండా, మరికొన్ని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తు న్నారు. నిజానికి ప్రతి ఐదేళ్ళకోసారి మందుల షాపులు, లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి. రెన్యువల్ కోసం డీసీఏకు దరఖాస్తు చేసుకోవాలి. కొంత మంది రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్టు-1940 ప్రకారం లైసెన్సు రెన్యువల్ జరిగేంత వరకు షాపులను తెరవకూడదు. కానీ దరఖాస్తు చేసుకున్నప్పుడు డీసీఏ వారు ఇచ్చే అక్‌నాలెడ్జ్‌మెంట్ రిసిప్టుపైనే దాదాపు మెడికల్ దుకాణాలు చెలామణి అవుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్‌డ్ డ్రగ్స్ స్టోర్‌లలో రిజిస్టర్ ఫార్మసిస్టుల ద్వారానే మందులను అమ్మించాలి. నగరంలో అత్యధిక మెడికల్ దుకాణాల్లో అసలు ఫార్మాసిస్టులే ఉండడం లేదని, కేవలం పదో తరగతి, ఇంటర్ చదివిన వారితోనే మందులను విక్రయింపజేస్తున్నారని ఆరోపణలున్నాయి. పర్యవేక్షణకు వచ్చిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు కొంత మొత్తం ముట్టజెపితే ఈ విషయం పట్టించుకోవడంలేదని ఫిర్యాదులున్నాయి. కొన్ని మెడికల్ దుకాణాల్లో నకిలీ, నాసిరకం మందుల విక్రయాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయినా డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒక డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ నెలలో 10 మందుల శాంపిళ్ళను సేకరించి ల్యాబ్‌లకు పం పాలి. పరీక్షల్లో నకిలీ, నాసిరకం మందులని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అసలు శాంపిళ్ళనే సేకరించడం లేదన్న ఆరోపణలున్నాయి.

## ట్యాంక్‌బండ్‌పై ప్రారంభమైన ఫార్ములా ఈరేస్

హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫార్ములా ఈరేస్ ప్రారంభమైంది. శుక్రవారం ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన ప్రాక్టీస్‌రేస్‌లో పలువురు రేసర్లు రయ్.రయ్ మంటూ ట్రాక్‌చుట్టూ కలియతిరిగారు. మొత్తం 11జట్ల నుంచి 22మంది డ్రైవర్లు ఈప్రీస్‌లో పాల్గొన్నారు. అయితే ప్రాక్టీస్‌రేస్‌ను చూడటానికి శుక్రవారం పలువురు సెలబ్రిటీలు వారి కుటుంబసభ్యులు వచ్చారు. మహేశ్‌బాబు భార్య నమ్రతా శిరోద్కర్, నారా లోకేష్‌భార్య బ్రాహ్మణి, జూనియర్ ఎన్టీఆర్ భార్య లక్ష్మీప్రణతి, బ్యాడ్మింటన్ స్టార్ పివిసింధు సందడి చేశారు. అయితే ట్రాక్‌పైకి ప్రైవేట్ వాహనాలు రావడంలో రేస్ 45నిమిషాలపాటు ఆలస్యంగా ప్రారంభమైంది. రెండోవిడత రేస్ శనివారం ఉదయం 8.10గంటలకు ప్రారంభం కానుంది. సాగర తీరాన జరుగుతున్న ఈఅంతర్జాతీయ పోటీలకు 2.8 కిలోమీటర్ల స్ట్రీట్ సర్క్యూట్‌ను తీర్చిదిద్దారు. లుంబినీపార్కు నుంచి ప్రారంభమై సచివాలయం పక్క నుంచి విం టర్ కాంపౌండ్,ఐమాక్స్ మీందుగా ఎన్టీఆర్ గార్డెన్‌వరకు ఈ రేంస్ సాగనుంది. మొత్తం 11ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలకు చెందిన ఎలక్ట్రిక్ కార్లు పాల్గొనే ఈ పోటీల్లో 22మంది రేసర్లు సత్తాచాటనున్నారు. కాగా రేపు ఉదయం 8.10 నుంచి 8.40వరకు రెండో విడత ప్రాక్టీస్ రేస్ జరగనుంది. అలాగే ఉదయం 10.40కి అర్హత పోటీలు, మధ్యాహ్నం 3గంటలకు ప్రాధాన రేస్ జరగనుంది.




హుస్సేన్‌సాగర్ తీరాన ఫార్ములా ప్రాక్టీస్ ఇ రేసింగ్ జరిగింది. (ఇన్‌సెట్‌లో) రేసింగ్ చూడడానికి వచ్చిన నారా బ్రమ్మాణి, లక్ష్మిప్రణతి

## మల్లయుద్ధ పోటీలు అభినందనీయం

### కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్

**ఎల్బీస్టేడియంలో ఉత్కంఠగా సాగుతున్న రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్**

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మల్లయుద్ధ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ నిర్వాహకులను కేంద్రక్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అభినందించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సన్నద్ధమయ్యేలా ఆర్థిక సహకారం అందించడం గొప్పవిషయమని నిర్వాహకులకు పంపిన వీడియో సందేశంలో పేర్కొన్నారు. ముఖేష్‌గౌడ్ మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సుపరిచితుడు. ఆయన మంచి రెజ్లర్, ముఖేష్‌గౌడ్ స్మారకార్థం భారీ స్థాయిలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించడం అభినందనీయం. 17కేటగిరీలు, రూ.30లక్షల బహుమతి ,రూ.5లక్షల ఉపకార వేతనాలతో కడూఇన టోర్నమెంట్ నిర్వహిస్తున్న శ్రేష్ఠ ఫౌండేసన్ వ్యవస్థాపకులు, బిజెపి నాయకులు విక్రంగౌడ్‌కు ప్రత్యేక అభినందనలు. మల్లయుద్ధలో అమ్మాయిల కు ప్రత్యేకంగా ఛాంపియన్‌షిప్ నిర్వహించడం ఆహ్వానించదగిన పరిణామం.ఈస్థాయిలో టోర్నమెంట్ నిర్వహిస్తున్న విక్రంగౌడ్‌ను త్వరలోనే స్వయంగా కలిసి అభినందిస్తాను"అని అనురాగ్ ఠాకూర్ తెలిపారు. తొలిరోజు పురుషుల అండర్ 15, అండర్ 17, విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. రెండోరోజు పురుషుల సీనియర్ విభాగంలో 55కేజీలు, 60కేజీలు ,66కేజీల కేటగిరీల్లో పోటీలు కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 700మంది రెజ్లర్లు ఈటోర్నిలో పోటీ పడుతున్నారు.



రెజ్లింగ్ పోటీల్లో తలపడుతున్న రెజ్లర్లు

## ప్రజల సొమ్ము దోచుకున్న అదాని అరెస్టు చేయాలంటూ యువజన కాంగ్రెస్ ఆందోళన



చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా కుదిపేసిన అదాని స్కాంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో అదాని దిష్టిబొమ్మ దగ్దం చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదాని డౌన్ డౌన్, మోదీ డౌన్‌డౌన్ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దేశ ప్రజల సొమ్మును దోచుకుని స్వార్థానికి వాడుకుంటున్న అదానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ స్కామ్‌పై జేపీసీ ద్వారా లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ద్వారా విచారణ చేసేంతవరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ సూచనల మేరకు నగర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనాయక్, వాజీద్‌హుస్సేన్, వీడీ.కృష్ణ, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, మధుతి, విక్కి, అభిషేక్‌కెన్నడీ, మేడి సురేష్, మధు పాల్గొన్నారు.

## రోడ్ల మూసి వేతపై వాడివేడిగా సాగిన కంటోన్మెంట్ బోర్డు సమావేశం




కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్,బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు సమావేశం శుక్రవారం వాడి వేడిగా సాగింది. బోర్డు అధ్యక్షుడు,బ్రిగేడియర్ సోమశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ, సిఈఓ మధుకర్ నాయక్‌లు పాల్గొన్నారు. ఆర్మీ ఏరియాలో రోడ్ల మూసి వేతపై చర్చ జరిగింది. దీనికి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వచ్చే బోర్డు సమావేశంలో చర్చిస్తామన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ సూచనల మేరకు రోడ్ల మూసి వేతపై తుది నిర్ణయం తీసుకుంటామని చర్చించారు. అయితే ఆర్మీ, మిలటరీ ఏరియాలో రహదారులను ఎలా మూస్తారని నిలదీశారు. రోడ్ల మూసి వేతకు సంబంధించిన విషయాలను మళ్లీ నోటిఫికేషన్ ఎలా ఇచ్చారని చర్చించారు సీ- కేటగిరికి చెందిన బోర్డు పరిధిలోని రోడ్లను ఆర్మీ అధికారులు ఎలా మూసి వేస్తారని ఆరోపించారు. టోల్‌గేట్ వసూళ్లపై కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చే వరకు వసూళ్లను యధా విధిగా కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ విజయ్‌కుమార్ బాలన్ నాయర్ పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి యత్నించిన టీఎస్ టాక్సీ జెఏసి నాయకులు అరెస్టు



పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న నాయకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: అసెంబ్లీ ముట్టడికి యత్నించిన టీఎస్ టాక్సీజేఏసీ నాయకులను ముందస్తుగా అంబర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ టాక్సీ డ్రైవర్లు జేఏసీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టాక్సీ జేఏసీ చైర్మన్ షేక్ సలావుద్దీన్ మాట్లాడుతూ టాక్సీ డ్రైవర్ల సమస్యలను పరిష్కారిం చడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో గాజులపాటి నరేష్, అల్వాల్ కిరణ్, సంతోష్‌గుప్త పాల్గొన్నారు.

## వాస్తవ సంఘటనల నేపథ్యంలో 'మంచు గులాబి' నవల

### తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్




గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ అయాచితం శ్రీధర్ తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: 'మంచు గులాబీ' నవలలోని పాత్రలు, సంఘటనలు అన్నీ రోజు మనకు తారస పడే వాస్తవానికి దగ్గరగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. సమాజాన్ని మనుషులను అర్థం చేసుకున్న వారే ఇట్టి రచనలు చేయగలరని రచయిత్రిని అభినందించారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధినేత కళావిఎస్.జనార్ధనమూర్తి నిర్వహణలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి.రమణాచారి జన్మదిన వేడుకల సప్తాహం కార్యక్రమంలలో భాగంగా ప్రముఖ రచయిత్రి ఇందిరాదేవి రచించిన 'మందుగులాబీ' నవల ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందది. ముఖ్యఅతిథిగా డాక్టర్ అయాచితం శ్రీధర్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. భర్త ఆర్మీలో అధికారి కావటం వల్ల వివిధ ప్రాంతాల్ని, వ్యక్తులను దర్శించే అవకాశం ఇందిరాదేవికి కలిగిందన్నారు. భాష సలువుగా విసుగు కలుగని రీతిలో కధనం ఉందని అన్నారు. రమణాచారి జన్మదినోత్సవం సందర్భంగా సంగీత, నృత్య, జానపద కళలు, సాహిత్యభరితంగా వారంరోజుల పాటు జరపటం విశిష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గానసభ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.రావు, గాయనీ లలిత పాల్గొన్నారు.

## జంట హత్యల కేసు నిందితుడు లిక్కి వినయ్‌పై పిడియాక్ట్

ఉప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ఉప్పల్‌లో సంచలనం సృష్టించిన జంట హత్య కేసులో నిందితుడు లిక్కి వినయ్‌రెడ్డిపై రాచకొండ పోలీసులు పిడియాక్ట్ నమోదు చేశారు. సిఐ గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ పిఎస్ పరిధిలో గత ఏడాది అక్టోబర్ 14వ తేదిన ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉంటున్న పూజారి నరసింహాస్వామి, అతని కుమారుడిని కొడవళ్లు, కత్తులతో దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు చర్లపల్లి జైలులో ఉంచారు. అయితే రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు పోలీసులు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు, శాంతిభద్రలతల పరిరక్షించేందుకు సంఘ వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిందితుడు మామిడిపల్లికి చెందిన లిక్కి వినయ్‌రెడ్డి అలియాస్ లిక్కి అలియాస్ చింటూలపై పిడియాక్ట్ నమోదు చేసినట్లు తెలిపారు.

## చెరువు కంపు.. డ్రైనేజీ పొంగు కనిపించదా: సామారంగారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా చెరువు సుందరీకరణ పట్టించుకోవడంలేదని, డ్రైనేజీలు పొంగుతున్న ప్రజాసమస్యలు కనిపించడం లేదాఅని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ప్రశ్నించారు. ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ గడ్డిఅన్నారం డివిజన్ ప్రగతినగర్ శక్తికేంద్రలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెరువులోకి మరుగునీరు వల్ల చుట్టూప్రక్కల కాలనీలలో దుర్గంధం, దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, చికెన్‌గునియా, మలేరియా లాంటి జ్వరాలతో కాలనీ వాసులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో వేసిన డ్రైనేజిలైన్లు ఇప్పటివరకు మార్చలేదన్నారు. చిన్నపాటి వర్షంతో ఇండ్లు ముంపునకు గురవుతున్నాయన్నారు. మ్యాన్‌హోల్‌లో డీసీఎం పడిన మ్యాన్‌హోల్‌ను రిపేర్ చేయదన్నారు. ఆయా సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమమహేశ్వర్‌రెడ్డి డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శక్తికేంద్ర ఇంచార్జి రాంరెడ్డి, మధు, రవి, దినేష్, ధన్‌రాజ్, నర్సింగ్ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్


యోగా పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ప్రతిఒక్కరూ యోగ చేయాలని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మాజీఎంపీ బూర నర్సయ్యగౌడ్ పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి దిల్‌సుఖ్‌నగర్ లోటస్ ల్యాబ్ పబ్లిక్‌స్కూల్‌లో యోగా గురువు ఇస్మాయిల్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీషిరిడిసాయి అష్టాంగ 15రోజుల యోగశిక్షణా తరగతుల బ్రోచర్లు బూర నరసయ్యగౌడ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భారతీయ రుషి సంప్రదాయమని, ప్రస్తుత తరుణంలో కాలుష్యం పెరగడం వల్ల అందరూ అనారోగ్యాల పాలవుతున్నారని, వారికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాల అనుభవం ఉన్న ఇస్మాయిల్‌గురూజీ నిర్వహించే ఈ శిక్షణలో పాల్గొనాలని సూచించారు. యోగ శిక్షణలో వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యానము, సూర్య నమస్కారాలు ప్రత్యేకంగా షిరిడి సాయిసమాధి స్థితిని సాధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాస్ తప్పుతనగిరిస్వామి, బిజెపి నాయకులు బూర మల్సూర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కళాకారులంతా మన జాతిసంపద

**హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు**


నాట్యగురువు కళాకృష్ణను నృత్యపురస్కారంతో సత్కరిస్తున్న జస్టిస్ రామలింగేశ్వరరావు, రేవతిరామకృష్ణ, భాగిశాస్త్రి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : సంగీత నృత్య కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తాయని, అందుకే ముందుతరాల వారు కళాలను ఇతోధికంగా ప్రేమిస్తూ, ప్రదర్శిస్తూ ప్రజానీకానికి సేదతీర్చే వారన్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రామలింగేశ్వరరావు మన పూర్వ కళాకారుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారంతా మన జాతిసంపద, మనకి అదృష్టమన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి కళాపీఠం ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత రంగస్థల ప్రయోక్త బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి 86వ శతజయంతిని పురస్కరించుకొని ఆయన పేరిట ఏర్పాటు చేసిన నృత్య పురస్కారాన్ని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ ఆంధ్రనాట్య గురువు కళాకృష్ణకు బహూకరణ రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వరరావు విశిష్ట అతిథులు రంగస్థల ప్రముఖులు సుబ్బరాయశర్మ, డి.ఎస్.ఎన్.మూర్తి, నాట్యగురువు భాగవతుల సేతురాం, రేవతి రామకృష్ణ, భాగిశాస్త్రి తదితరులతో కలిసి నాట్యగురువు కళాకృష్ణను ఘనంగా సత్కరించి బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి నృత్యపురస్కారం ప్రదానంచేసి ఎంతగానో అభినందించగా అభినవ సత్యభావ, అభినయ రాయంచ నాట్యగురు కళాకృష్ణ అని అధ్యక్షపన్యాసంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సారిపల్లి కొండలరావు అన్నారు.

## బిజెపి పాలనలోనే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది : విఠల్


బండ్లగూడ కార్పోరేషన్‌లో జరిగిన "ప్రజాగోస-బీజేపీ భరోసా" సమావేశంలో మాట్లాడుతున్న ఆపార్టీ అధికార ప్రతినిధి విఠల్

నార్సింగి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ పాలనలోనే భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి సిహెచ్.విఠల్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ సమావేశంను మహిమాన్విత కాళికామాతను దర్శించుకొని బండ్లగూడ కార్పోరేషన్‌లో నిర్వహించారు. కార్పోరేషన్ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విఠల్ మాట్లాడుతూ శక్తి కేంద్రాలను బలోపేతం చేసుకునేందుకు ప్రతీ బీజేపీ నాయకుడు సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రజల సమస్యలపై ముందుండి పోరాడాలని, అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూడాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. నిత్యం ప్రజల మధ్యన ఎవరుంటే వారివెంటనే ఎన్నికల వేళ ప్రజలుంటారని తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడిగితే ప్రయోజనం ఉండదని, అన్ని వేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు ప్రేమ్‌రాజ్, అంజన్‌కుమార్, శ్రీధర్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, వేణుగోపాల్, పిఎస్.మల్లారెడ్డి, భూపాల్‌గౌడ్, ప్రశాంత్ నాయక్, శక్తికేంద్రం ఇంచార్జి నర్సింగ్‌గౌడ్, భూత్ అధ్యక్షుడు విజయ్ కుమార్, అశోక్, మల్లేష్ యాదవ్, మహాలింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన బిజెపి కార్పొరేటర్లు అరెస్ట్


అసెంబ్లీ ఎదురుగా మహాలక్ష్మిరామన్‌గౌడ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి నిధులను మహానగరాభివృద్ధి కోసం ఖర్చు చేయాలని, బడ్జెట్‌లో అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ప్రదర్శనకు వెళుతున్న అనేక మంది కార్పొరేటర్లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్‌గౌడ్ అసెంబ్లీలోకి చొరబడడానికి వెళ్లటానికి ప్రయత్నించగా అరెస్టు చేశారు. గన్‌పార్కు వద్ద అరెస్టయిన వారిలో మహాలక్ష్మితోపాటు కార్పొరేటర్లు రవిచారి, కన్నె ఉమారమేష్‌యాదవ్, శ్రీవాణి, నర్సింహారెడ్డి, వంగా మధుసూదనారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ, జీహెచ్‌ఎంసి ద్వారా వచ్చిన నిధులన్నింటిని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చుచేస్తూ హైదరాబాద్ మహానగరానికి మొండిచేయి చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ జిహెచ్‌ఎంసి బడ్జెట్‌లో 30 వేల కోట్లు కేటాయించాలని కార్పొరేటర్లు డిమాండ్ చేస్తే కేవలం 30 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్దఎత్తున కార్పొరేటర్లు ఆందోళన చేపడతారని వారు హెచ్చరించారు.

## అల్మాస్‌గూడలో గ్రీన్ జోన్‌ను ఎత్తివేయాలని కలెక్టర్‌కు వినతి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ రెవెన్యూ సర్వే నెంబర్లు 122, 123, 124, 129లపై గతంలో విధించిన గ్రీన్ జోన్‌ను తొలగించాలని డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డిలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం వారు గ్రీన్ జోన్ తొలగింపు ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులతో కలిసి కలెక్టర్ డాక్టర్ హరీష్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ జోన్ విధించడం వల్ల స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించారు. గ్రీన్ జోన్ వల్ల ఆయా సర్వే నెంబర్లలో నివసిస్తున్న వెయ్యి కుటుంబాల వారితో పాటు ఖాళీ ప్లాట్లకు సంబంధించిన మరో వెయ్యి కుటుంబాల వారు ఆందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు. స్వంత ప్లాట్లు ఉన్నా బడంగ్‌పేట్ కార్పొరేషన్ గ్రీన్ జోన్ కారణంగా అనుమతులు ఇవ్వడం లేదనీ, గతంలో గ్రామ పంచాయతీ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారికి అదనపు అంతస్తుల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. కుటుంబ అవసరాల కోసం ప్లాట్లు ఉన్నా గ్రీన్ జోన్ కారణంగా మార్కెట్‌లో తక్కువ విలువ చేస్తున్నదని వారు తెలిపారు. కార్పొరేషన్‌లోని మిగతా ప్రాంతాల వారితో సమానంగా ఇక్కడి ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా అనుమతుల విషయంలో ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దృష్టికి ఇక్కడి ప్రజల సమస్యను తీసుకెళ్ళి గ్రీన్ జోన్‌ను ఎత్తివేయాలని వారు కోరారు.

## నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**కార్పొరేటర్ జితేందర్‌నాథ్**


నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్ నాథ్ అధికారులను కోరడం జరిగింది. శుక్రవారం డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కుటియా టెంపుల్ వద్ద కొనసాగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది వరదలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్ కిరణ్ ఖాద్రి సలీం పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

అల్వాల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ మచ్చబొల్లారం డివిజన్ పార్టీ కార్యాలయానికి శుక్రవారం ప్రారంభోత్సవం జరిగింది. సెలెక్ట్ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షుడు హరీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు హాజరయ్యారు. జిల్లా బిసి మోర్చా మాజీ అధ్యక్షుడు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక నుంచి డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకలాపాలు ఇక్కడి నుంచే సాగుతాయని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆర్‌కె శ్రీనివాస్ సదానంద్‌గౌడ్ జిల్లెల రవి యాదవ్ ప్రకాష్ చౌదరి మల్లిఖార్జున్‌గౌడ్ గొని మల్లిఖార్జున్ యాదవ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు వైద్య సేవలను పరిశీలించిన డీఎంహెచ్ఓ



సికింద్రాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్ ఐడీహెచ్ కాలనీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని సికింద్రాబాద్ డిఎంహెచ్ఓ వెంకట్ శుక్రవారం సందర్శించారు. వైద్య సేవలు అందించడానికి వచ్చిన సిబ్బందిని సేవల విషయమై ఆరా తీశారు. అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌ను కూడా పరిశీలించారు. ఇక్కడి సిబ్బందిని వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రశాంతి, సత్యమ్మ, దయానంద్, పుష్ప, రాఘవమ్మ, ఆశా వర్కర్‌లు అర్చన, అనిత, మంజుల, మనియమ్మ, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజులు పాల్గొన్నారు.

## 13న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సమావేశం


సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : సికింద్రాబాద్‌లోని ఫరేడ్ గ్రౌండ్స్‌లో ఫిబ్రవరి నెల 17వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నాయకులు, కార్యకర్తలను కోరారు. మైలార్‌దేవ్‌పల్లిలో శుక్రవారం బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన బండ్లగూడలోని జిఆర్‌కె గార్డెన్‌లో బిఆర్ఎస్ బహిరంగ సభపై నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు ముస్లిం మహిళా సదస్సు


సమావేశంలో పాల్గొన్న మస్తాన్ అలీ,సాబేర్ పాషా ఖాద్రి

చార్మినార్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : జామితుల్ మోమినాథ్ ఆధ్వర్యంలో మీరాలం ఈద్గాలో శని,ఆదివారాలు రెండు రోజులు జరగనున్న ముస్లిం మహిళా సదస్సుకు అన్ని ఏర్పాట్లు చేశామని జామితుల్ మోమినాథ్ అధ్యక్షులు డా.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ మస్తాన్ అలీ,ప్రతినిధి డా.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ సాబేర్ పాషా ఖాద్రిలు తెలిపారు. ఉదయం 9 నుంచి 3 గంటలు వరకు మీరాలంలో జరగనున్న మహిళా సదస్సులో పలు అంశాలపై చర్చ జరుగుతుందని వారు తెలియజేశారు. కర్ణాటక,కాశ్మీర్,ఎపి, తెలంగాణ, మహారాష్ట్ర, పలు ప్రాంతాలకు చెందిన ముస్లిం మత ప్రముఖులు సదస్సులో పాల్గొంటున్నారని వారు తెలిపారు.

## త్వరలో తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునీకరణ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్‌లు అవసరమైన ప్రాంతాలలో అధునీకరించేందుకు ఏర్పాట్లు జరుపనున్నట్లు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. శుక్రవారం సీతాఫల్‌మండిలో జలమండలి డీజీఎం, మేనేజర్‌లతో సమావేశమయ్యారు. డివిజన్‌లో నెలకొన్ని తాగునీటి, డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. నూతన పైప్‌లైన్‌లకు ఏర్పాట్లు జరపాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో డీజీఎం వై. కృష్ణ, మానేజర్ అన్విత్, జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నం.59 దరఖాస్తుదారులు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి: తహసీల్దార్



ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: జీఓ నం. 59 దరఖాస్తుదారులు ప్రత్యేక డ్రైవ్‌లో వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఉప్పల్ తహసిల్దార్ కె. గౌతమ్‌కుమార్ సూచించారు. జీఓ నెంబరు 59 దరఖాస్తుదారులకు ఈ వారం రోజులు జరిగే ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ తహశీల్దారు కె.గౌతమ్‌కుమార్ తెలిపారు. ఎవరైతే జీఓ నెంబరు 59కింద భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారో వారు ఫీజు చెల్లిస్తే వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఈ డ్రైవ్‌లో దరఖాస్తుల పరిశీలన, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నడుస్తుందన్నారు. ఉప్పల్ మండల పరిధిలో 221మంది లబ్ధిదారులకు డిమాండ్ నోటీసులు అందచేశామని, వీరిలో ఇప్పటికే 16మంది ఫీజు చెల్లించారన్నారు.

## బండ్లగూడలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో నిర్మిస్తున్న వాటర్ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్‌లోని రాక్ చర్చ్ వద్ద నూతనంగా నిర్మితమవుతున్న 10.లక్షల లీటర్ వాటర్ ట్యాంక్ నుంచి ప్రశాంత్‌నగర్ సంపు వరకు వేస్తున్న వాటర్ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. మౌళిక వసతులైన తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు వంటి వాటి నిర్మాణానికి తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. గతంలో కన్నా నీటి సరఫరాను పెంచాలని జల మండలి అధికారులపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో ఒత్తిడి పెంచామన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నీటి క్వాంటిటీని పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మేయర్ మహేందర్‌గౌడ్ తెలిపారు.

## 'ఛలో అసెంబ్లీ'కి తరలిన ఆటోడ్రైవర్ల అరెస్ట్



ఆటోడ్రైవర్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం 'ఛలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన అనేక మంది డ్రైవర్లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ అరెస్టుల పరంపర గురువారం రాత్రి నుంచే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ సంఘాల జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు వివిధ ప్రాంతాలలో ఆటోడ్రైవర్లు హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌కు చేరుకుని ఛలో అసెంబ్లీ ప్రదర్శన ప్రారంభించారు. దీంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆటోడ్రైవర్లకు మధ్య తోపులాట, ఉద్రిక్తత ఏర్పడింది. అంతకుముందు జెఏసి కన్వీనర్ బి.వెంకటేశం, ఏఐటియుసి సీనియర్ నేత వి.ఎస్.బోస్ మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాల నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, కానీ ప్రభుత్వం ఆటో మీటర్ చార్జీలు పెంచడంలో ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు ఎ.సత్తిరెడ్డి, ఎం.ఎ.సలీం, నజీర్, ఆర్.మల్లేష్, కొమురవెల్లి బాబు, ఎస్‌కె లతీఫ్, ఎన్.శ్రీనివాస్, యాదగిరి, ఫరూక్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, జెఏసి నేతలు ఎండి అమానుల్లాఖాన్, ఉమర్‌ఖాన్, జంగయ్య, జి.మల్లేష్‌గౌడ్, అజయ్‌బాబు, వి.కిరణ్ తదితర నేతల ఇళ్లపై పోలీసులు దాడిచేసి బలవంతంగా అరెస్టు చేశారు.

## ఘనంగా ప్రముఖ అర్కిటెక్ట్ బాలకృష్ణ దోషి సంస్మరణదినం


బాలక్రిష్ణ దోసి సంస్మరణ సభకు హాజరైన అతిధులు, అధ్యాపకులు, విద్యార్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజీ ఆధ్వర్యంలో ఆర్కిటెక్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ అర్కిటెక్ట్ బాలకృష్ణ దోషి సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజీలోని జెబిఆర్‌ఎసి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.గాయత్రి జోగన్‌పల్లి కీలక పాత్ర పోషించారు. ఇన్‌టాక్ మెంబర్, ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ ఫౌండర్ వేదకుమార్ మణికొండ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ దోషి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగరంలో ప్రముఖ అర్చిటెక్ట్స్, అర్బన్ ప్లానర్స్ ఆర్.సంజీవ్ జోషి, ఆర్.జి.జయకృష్ణన్ నాయర్, జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజీ అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇసిఐఎల్ హౌసింగ్ టౌన్‌షిప్ ప్రాజెక్టు, సైబరాబాద్ అర్కిటెక్చర్ ప్రాజెక్టర్ల పనితీరుపై బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బాలకృష్ణ దోషి.. డిజైన్ ఫిలాసఫీ, నైపుణ్యాలపై ప్రాధాన్యతనిస్తూ జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు ప్రజెంటేషన్ చేశారు. అలాగే లూసియానాలో దోసిపైన చిత్రీకరించిన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు ఆర్కిటెక్చర్ నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.

## తలసీమియా, క్యాన్సర్ రోగులను ఆదుకోండి


టిఎన్‌జిఓ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ సన్మానిస్తున్న దృశ్యం

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యోగులందరు, ఈనెల 16వ తేదిన జరిగే రక్తదాన శిభిరంలో రక్తదానం చేసి,తలసీ మియా,క్యాన్సర్ రోగులను ఆదుకోవాలని తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ పిలుపు నిచ్చారు. గురువారం టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఉద్యోగుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తెలంగాణ ఉద్యోగిగా,మానవ దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా తలసీమియా, క్యాన్సర్ రోగులకు రక్షించివారమవుతామన్నారు. జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులతోపాటు, బందువులను తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, టిఎన్‌జిఓ విద్యాశాఖ ప్రతినిధులు ఎం.బాస్కర్ డేవిడ్, బి.రవి, రేణుక, హమ్మద్అల్తాఫ్, ఇమ్రాన్, సాయిలేఖ, లావణ్య, జ్యోతి, విష్ణు, సౌజన్య ప్రియాదేవ్‌ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## 59జీఓను సద్వినియోగం చేసుకోవాలి


స్థానికులకు 59జీఓ వివరాలు వెల్లడిస్తున్న ఆర్‌డీఓ

జీడిమెట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దేవమ్మబస్తీ, నందానగర్‌లలో శుక్రవారం 59జీఓ ధరఖాస్తుదారులకు ఆర్‌డీఓ, తహశీల్దార్ 59జీఓ విధి విధానాలను తెలిపారు. ఈ 59జీఓ కింద ధరఖాస్తు చేసుకున్నవారు నెల నెలా వాయిదా పద్దతిలో రుసుము చెల్లించే విధంగా ఆర్‌డీఓ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 125 గజాల లోపు భూమి ఉన్నవారు 59జీఓ కింద ధరఖాస్తు చేసుకొని రెగ్యులరైజ్ చేసుకోవాడానికి ఈనెల ఆఖరి తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. గడువు ముగిసే లోపల రుసుము చెల్లించి ఈజీఓను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు కట్టమైసమ్మ ఎల్లమ్మ జాతర

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర మహోత్సవములు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 15వ తేదీవరకు జాతర మహోత్సవములు జరగనున్నాయని, శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారికి విశేష పూజలతో పాటు సూరారం గ్రామ పరిధిలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడబడుతుంది. ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భోనాలు, మొక్కుబడులు సమర్పించుకుంటారని, సోమవారం రంగం, భవిష్యవాణి, పోతరాజుల విన్యాసాలతో అమ్మ వారి ఊరేగింపు జరుగుతుందని, బుధవారం రోజు మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటకై 11కేవీ ప్రాగా టూల్స్ ఫీడర్ ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌సీఎల్ గోదావరి, దుర్గా విహార్, శాంతాశ్రీరామ్, ఆదిత్య విల్లాస్, కోణార్క్ ఆసుపత్రి, ప్రాగాటూల్స్ కాలనీ, జీఆర్ఎస్ ఎన్‌క్లేవ్, లక్ష్మీగంగ తదితర ప్రాంతాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 11కేవీ పైపులైన్ రోడ్డు ఫీడర్ పరిధిలోని బీహెచ్‌ఈఎల్ విస్టా కాలనీ, ఆర్టీకల్చర్, శ్వేతాఆర్యన్, ఆర్బ్ బర్గ్, జెడ్ఆర్ఏజెడ్ కన్‌స్ట్రక్షన్, ఆర్‌వీ నిర్మాణ్స్, మారుతీ సన్‌సిటీ, సుభాష్‌నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

## రేణుకా ఎల్లమ్మ విగ్రహావిష్కరణ


అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నేతల

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: జవహార్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చామకుర మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే ధ్యేయం : శ్రీగణేష్


మట్‌పోర్ట్ ఉత్తరయ్య బస్తీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కంటోన్మెంట్ నేత శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన ధ్యేయమని ప్రముఖ నాయకుడు, సామాజిక కార్యకర్త ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 3వ వార్డు మట్‌పోర్ట్ ఉత్తరయ్య బస్తీలో శ్రీగణేష్ సొంత నిధులతో నిర్మించిన టాయిలెట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు శ్రీగణేష్‌కు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశారు. అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సాయన్న ఉత్తరయ్య బస్తీలో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు ఉత్తరయ్య, వెంకట్, రాముడు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.


పురానాపూల్ డివిజన్ పరిధిలో బిటి ప్యాచ్‌లను వేయిస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్

## హెల్త్ సెంటర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

### నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి



ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: లాలాపేట్‌లో ఉన్న తుకారంగేటర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి పేర్కొన్నారు. లాలాపేట్ హెల్త్ సెంటర్‌లో జరిగిన హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ (హెచ్‌డిఎస్) సమావేశానికి శ్రీలత శోభన్‌రెడ్డి హాజరై వైద్య సిబ్బందికి వివిధ సూచనలు చేశారు. హాస్పిటల్లో వైద్య సిబ్బందికి కనీస మౌలిక సదుపాయాలు లైన డ్రెస్సింగ్ రూం. వాష్‌రూం. మంచినీరు. బోర్ వాటర్, రోగుల కోసం బాత్‌రూంలు లేవని డిప్యూటీ మేయర్‌కు సమస్యలను తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.సాయి శంకర్, తహసిల్దార్ మాధవి, జిహెచ్‌ఎంసీ ఎఎంహెచ్‌వో డా. రవీందర్, ఐసిడీఎస్ సునందతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాచారం హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువు ఎస్‌టీపీ పనులను పర్యవేక్షించిన కార్పోరేటర్



నాచారం ఎస్‌టీపీ పనులను తెలుసుకుంటున్న కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: నాచారం హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువు వద్ద కొనసాగుతున్న 17.5 ఎంఎల్‌డీ ఎస్‌టీపీ పనులను కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ శుక్రవాంర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీకి అదనంగా రూ.30 కోట్ల రూపాలయల వ్యయంతో 17.5 ఎంఎల్‌డీ సామర్థ్యం పనులు దాదాపు ముంగింపు దిశకు చేరుకున్నాయన్నారు. ఎస్‌టీపీ ప్రారంభమైన తరువాత మురుగు జలాలు శుద్ధి అయి చెరువులోకి పంపించడం జరుగుతుందన్నారు. దీంతో ఈ ప్రాంతంలో గుర్రెపుడెక్కల సమస్య, దోమల సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్టిపీ డిజీఎం నాగేశ్వర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, పలువురు పాల్గొన్నారు.

## వెస్టర్న్ డాన్స్ పోటీలు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: విద్యార్థులలోని సృజనాత్మకశక్తిని బయటకు తీసుకువచ్చేందుకు పాఠశాల కృషి చేస్తుందని ప్రముఖ కొరియోగ్రాఫర్ కపిల్, పాఠశాల జెడ్ఈవో అంకమ్మరావు పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లోని భాష్యం ఏడు బ్రాంచ్ల విద్యార్థులతో వెస్టర్న్ డాన్స్ పోటీలను నిర్వహించారు. పోటీలలో విద్యార్థులు ఒకరిని మించి ఒకరు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఆటపాటలతో అలరించడం వల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా వృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

ఉప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పేదలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇప్పించడంతో పాటు, మహిళలకు కుట్టు శిక్షణ అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు రాగిడి లక్ష్మారెడ్డిని అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, మేడల మల్లి కార్జున్‌గౌడ్, గణేష్‌నాయక్, ఆశు, షబ్బీర్, కరిపే సంతోష్ కుమార్, పలువురు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## దశలవారిగా అభివృద్ధి పనులు : బన్నాల గీత

ఉప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ మల్లికార్జునగర్, సీతారామకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాలువ పనులను, సిసి రోడ్డు పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు డివిజన్ పరిధిలో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎన్‌జిఆర్‌ఐ నుంచి వచ్చే వరద నీటి సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం లభిస్తుందన్నారు. కొత్త సిసి రోడ్డు నిర్మిస్తున్న ప్రాంతాల్లో ఎక్కడైనా సివరేజీ లైన్లు పగిలితే వెంటనే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయాలని సూచించారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు ఆర్.కృష్ణయ్య వినతి



భూపేందర్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య కేంద్రమంత్రి, ప్రధాన మంత్రి సన్నిహితుడు భూపేందర్‌యాదవ్‌ను కోరారు. ఈమేరకు ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యదేశం అని అన్ని కులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అప్పుడే దేశంలో సమైక్యతా, సమగ్రత, శాంతి ఉంటుందన్నారు. అందుకోసం బిసిలకు రావాల్సిన వాటాకోసం మరోసారి అధ్యయనం చేయాలన్నారు. రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిథ్యం 14శాతం కూడా దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందన్నారు. రాజ్యాధికారంతోనే బలహీనవర్గాలు కోటీశ్వరులు అవుతారని ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యా, ఉద్యోగం లభిస్తుందన్నారు. ఈసందర్భంగా తమ డిమాండ్లను ప్రధాని దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భూపేందర్‌యాదవ్ హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు. మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, పెరెకే సురేష్, భూపేష్‌సాగర్, లాల్‌కృష్ణ, గుజ్జసత్యం, వెంకన్నగౌడ్, వేముల రామకృష్ణ, నందగోపాల్, మారేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఎన్నో కబ్జాలకు గురయ్యాయి



పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్‌నగర్ డివిజన్‌లో బృంధావన్‌కాలనీ, నందమూరి నగర్ కాలనీలలో ప్రజల సమస్యలు తెలుసు కొనుటకు శేరిలింగంపల్లి బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులని స్వయంగా ఆయన పరిశీలించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. వీటిలో ముఖ్యంగా డ్రైనేజి, నీటి సమస్యలు ప్రధానమైనదని ఇవే కాకుండా కరెంట్ తీగలు ఇళ్ళపై నుండి చాలా ప్రమాదకరంగా కిందకి వేలాడుతున్నాయని పేర్కొన్నారు. డివిజన్‌లో ప్రభుత్వ భూములు ఎన్నో కబ్జాలకు గురయ్యాయని ఇవే కాకుండా పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని ధ్వజమెత్తారు. ఈ సమస్యలపై మీ సమస్య మా పోరాటం ద్వారా త్వరలో వాటిని పరిష్కరించి ఒక కొలిక్కి తీసుకువస్తామని యోగానంద్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనకాచలం, వి.శ్రీనివాస్, నవీన్‌గౌడ్, కృష్ణంరాజు, శేషయ్య, కోటేశ్వరరావు, లక్ష్మీ అన్నపూర్ణ, కరుణాకర్, బాలకృష్ణ, బి.శ్రీనివాస్, నాగరాజు, కె.ప్రసాద్, లక్ష్మీనారాయణ, బాలాజీ, బ్రామయ్య, రత్నకుమార్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : మర్రి రాజశేఖర్ రెడ్డి



మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న టీ.ఆర్.ఎస్.కె.వి. ప్రతినిధులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్య మంత్రి కేసిఆర్ పేదప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని పార్లమెంట్ బిఆర్ఎస్ కార్యాలయంలో జవహార్ నగర్ అరుంధతి నగర్ ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన టీ.ఆర్.ఎస్.కె.వి సభ్యత్వాన్ని రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కె.వి. ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, నాయకులు ప్రభాకర్, కుమార్ రెడ్డి, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత సొసైటీలకు మద్యం షాపులను కేటాయింపు

### మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కల్లుగీత సొసైటీలకు మద్యం షాపులను కేటాయిస్తామని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయకుమార్‌గౌడ్‌లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మంత్రిని కమిటీ సభ్యులు కలిశారు. ప్రస్తుతం శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సొసైటీలకు ఆర్థికంగా అవకాశం లభిస్తుందని బాలగౌనిబాలరాజ్‌గౌడ్ అన్నారు.గౌడ సామాజికవర్గం ప్రభుత్వానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ గడ్డమీది విజయకుమార్‌గౌడ్, బి.వెంకటేశ్‌గౌడ్, పోతగాని ఐలయ్యగౌడ్, సింగం సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిపై రాజకీయాలు



జలమండలి అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌గౌడ్

బేగంబజార్, ఫిబ్రవరి 10ప్రభాతవార్త: మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని గత కొన్ని రోజులుగా నల్లపోచమ్మ దేవాలయానికి చెందిన భూమిపై కొంత మంది ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రాజకీయాలు చేస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌గౌడ్ తెలిపారు.ఈమేరకు నవ భారత్ డవలప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి గురువారం జిహెచ్‌ఎంసి జోనల్ కమీషనర్ రవికిరణ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఆలయానికి చెందిన భూమిపై ఏ పార్టీకి చెందిన నాయకులు జ్యోకం చేసుకోకుండా విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కొంతమంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.ప్రజలకు అందుబాటులో ఉంటున్నారో గుర్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం.చంద్రశేఖరరెడ్డి,శ్రీశైలం, అనిల్,రాజు,మూర్తి,మనోహర్,శ్రీనివాస్ యాదవ్,వినోద్‌నేపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బిజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్

### శ్యాంసుందర్ గౌడ్

మెట్టుగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ కార్నర్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్,జిల్లా ఇంచార్జీ నాగు రావు నామోజీ పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని దూద్‌బావి వద్ద శక్తి కేంద్రం ఇంచార్జీ నరేష్ మాదిగ ఆద్వర్యంలోప్రజా గోస బీజేపీ భరోసా పేరుతో స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న శ్యాంసుందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ స్ట్రీట్ కార్నర్‌తో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి, డివిజన్ ఇంచార్జి కనక్ల హరి, డివిజన్ అధ్యక్షులు ఏ.వి. శ్రీధర్ రావు, ప్రభుగుప్త, వీరన్న, సుక్క గణేష్ ముదిరాజ్, రాముచర్మ, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, దత్తు, రాజేష్ నాయర్, సతీస్‌రెడ్డి, కొమురన్న, శ్రీను, రమేష్, రాజేష్ ముదిరాజ్, మంజుల, అనుష, భానుమతి, నాగలక్ష్మి, సరోజ, అనంతలక్ష్మి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికార ప్రభుత్వం విఫలం : సత్యంశ్రీరంగం



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికార పార్టీ నేతలు పూర్తిగా విఫలమయ్యారని టిపిసిసి నాయకులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర 5వ రోజు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దిల్‌కుష్‌నగర్‌లో పిసీసీ సభ్యులు డా.సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కర పత్రాల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజగిరి జిల్లా ఐఎన్‌టియూసి అధ్యక్షులు గూడ ఐలయ్య హాజరయ్యారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజక నేతల అరెస్ట్



ప్లకార్డులతో ప్రదర్శన చేస్తున్న రజకులు

సైఫాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రాష్ట్రంలోని లక్షలాది మంది రజకుల సంక్షేమానికి రూ. 1200 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ప్రదర్శన నిర్వహిస్తున్న పలువురు రజక నేతలను పోలీసులు గన్‌పార్కు దగ్గర అరెస్టు చేశారు. అఖిల భారత రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో పలువురు రజకులు పాల్గొని అసెంబ్లీవైపు వెళుతుండగా పోలీసులు గన్‌పార్కు దగ్గర బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనీల్‌కుమార్‌రజక మాట్లాడుతూ, రాష్ట్రంలోని లక్షలాది మంది రజకులు దశాబ్దాల తరబడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఎస్సీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు.

## ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం



అంబేద్కర్,జగ్జీజీవన్‌రాం,వివేకనంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పిస్తున్న ఎన్నికల కమిటి ప్రతినిధులు

బేగంబజార్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,దివంగత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీజీవన్‌రాం,స్వామి వివేకనంద విగ్రహాలకు పూలమాలలు వేసి బస్తీ కమిటి ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు హరిజన అభ్యుధయ సంఘం స్వామి వివేకనంద నగర్ బస్తీ కమిటి ఎన్నికల ప్రతినిధులు ఎం.ప్రభాకర్,జె.నాగ రాజు,పి. మహేందర్, పి.సురేందర్, సిహెచ్.యాదగిరి, నందకుమార్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిజన అభ్యుధయ బస్తీ కమిటి ఎన్నికలను నిర్వహించేందుకుగాను 10,11,12 తేదిలల్లో నామినేషన్ల పర్వం ఉదం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు అందచేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రతినిధులు కె.బాల్‌రాజ్, బి.ప్రేమ్‌కుమార్, జి. సాయికిషోర్, ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

మలక్‌పేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి , జాతీయ ఎస్‌సి మోర్చా ప్రధాన కార్యదర్శి కుమార్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట నియోజకవర్గం మూసారాంబాగ్ డివిజన్‌లోని శ్రీపురం కాలనీ, వెస్ట్ ప్రశాంత్‌నగర్‌లో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల శక్తి కేంద్రాలలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమం ప్రారంభం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గద్దె దింపడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## జిహెచ్‌ఎంసికి నిధులు కేటాయించాలి: కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసికి తక్షణమే నిధులు విడుదల చేయాలని లేనిచో బిజెపి ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే నిధులతో మాత్రమే జిహెచ్‌ఎంసి పనులు జరుగుతున్నాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిధులు ఇవ్వటం లేదని తెలిపారు.హైదరాబాద్ నుంచి ఎక్కువ ఆధాయం వస్తున్నప్పటికి జిహెచ్‌ఎంసికి కేవలం ముప్పై కోట్లు రూపాయలను కేటాయించటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తక్షణమే జిహెచ్‌ఎంసికి ఐదు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 18న శిల్పకళావేదికలో "మెలోడీ ఆఫ్ రిథమ్"



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాకేష్ చౌసారియా, శ్రీనివాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: హైదరాబాదీ, భారతీయ సంగీత ద్వయం జీవితకాలం గుర్తిండిపోయే సంగీత కచేరికి ఆతిధ్యమివ్వబోతుంది. ప్రసిద్ద భారతీయ తబలా ప్లేయర్, కంపోజర్, పెర్కషన్ వాద్యకారుడు ,సంగీత నిర్మాత పద్మ విభూషణ్ ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ఫిబ్రవరి 18న శిల్పకళా వేదికలో "మెలోడీ ర ఆఫ్ రిథమ్ " పేరుతో కచేరీ నిర్వహించనున్నారు.దీనిని సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం రాకేష్ చౌరాసియా, డాక్టర్ శ్రీనివాస్, ఆర్ట్ హబ్ వ్యవస్థాపకులు, వాగ్స్ ప్రతినిధులు ద్వయం, శివ, పునీత్‌గోయెల్ తదితరులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాకేష్‌చౌసారియా మాట్లాడుతూ ఉస్తాద్ జాకీర్ హుస్సేన్‌తో వేదిక పంచుకోవడం ఏకళాకారుడికైనా భిన్నమైన అనుభూతి అని అతని కచేరిలో పాల్గొనడం తనకు సంగీత ప్రియుల అదృష్టం అన్నారు.

## దళిత సాహిత్యంలో కలికితురాయి 'కండీషన్స్ అప్లయ్'

రవీంద్రభారతి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా. పసునూరి రవీందర్ కలం నుండి జాలువారిన కథాసంపుటి కండీషన్స్ అప్లయ్ కథాసంపుటి ఆధునిక దళిత సాహిత్యంలో కలికితురాయి అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార స్వీకర్త ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. డా. పసునూరి రచనలు సరళమైన భాషలో ప్రతీఒక్కరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో ఉంటాయని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడుతాయని, ఇలాంటి మరెన్నో రచనలు భవిష్యత్తుల్లో ఆయన రచించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతి కశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా విచ్చేసి గౌరవ అతిథులు ఎకె.ప్రభాకర్, పెద్దింటి అశోక్‌కుమార్, అపర్ణ, వెల్లండి శ్రీధర్, వేణు తదితరులతో కలిసి డా. పసునూరి రవీందర్ కథా సంపుటి కండీషన్స్ అప్లయ్‌ను ఆవిష్కరించి అభినందించారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు.

## ప్రతిష్టాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైన 'సరిగమప'




సరిగమప సోలో, బృంద ప్రదర్శన

రవీంద్రభారతి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : సంగీతం చిన్నారులను లాలించడే వే కాకుండా పశుపక్షాదులు, మానవులు ప్రతీఒక్కరికీ మధురాతిమధురాను భూతితో ఎంతో శ్రమ కష్టాలను నుండి ఉపశమనాన్ని, మానసికోల్లాసాన్ని, మాధుర్యాన్ని కలిగిస్తుందని, అన్నింటికీమించి మన పూర్వీకులు, పెద్దలు చెప్పినట్లు, ఎన్నో పరిశోధనల్లో రూఢీ అయినట్లు పలు వ్యాధుల నిర్మూలనలో సంగీతం ఎంతగానో ఉపకరిస్తుందని, సంగీతం సకలజీవుల సంజీవని అని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీకేంద్రమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. తల్లిదండ్రులు చిన్ననాటి నుండే పిల్లలకు తప్పకుండా చదువుతోపాటు సంగీతాన్ని నేర్పించాలని సూచించారు. కేవలం సంగీతమే ప్రధానంగా సరిగమప శీర్షిక నిర్వాహక సంస్థలు ఇలాంటి అద్భుత, సమున్నత, వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షదాయకమని నిర్వాహకులు రమణారావు, లలితారావులను, ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను, వారిని తీర్చిదిద్దిన గురువులు, కళాకారుల తల్లిదండ్రులను ఆయన ప్రశంసించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి నిర్విరామంగా సరిగమప శీర్షికన భారతీయ శాస్త్రీయ, ఆధ్యాత్మిక సంగీత ప్రక్రియల్లో అద్భుతంగా సాగి ప్రతిష్టాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదుకై నాందిపలికి వందలాదిమంది సంగీత కళాకారులు అన్నమయ్య, భక్తరామదాసు, పురందరదాసు కీర్తనలు, తదితర పలు అంశాలతో సోలో బృంద ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ప్రజా సంక్షేమానికి కృషి: బొక్క మధుసూధన్‌రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని బిజెపి సీనియర్ నాయకుడు బొక్క మధుసూధన్‌రెడ్డి అన్నారు. మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్ పార్కు, ఎస్‌బిహెచ్ పార్కులలో నూతనంగా వాటర్ ట్యాంకులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమూరి రాంకోటేశ్వరరావు, శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, వేణుగోపాల్, చందు, గాయత్రి, రమాదేవి పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిటీసు. టెండరు ప్రకటన నెట్ నం.41/E/HD/UPL/GHMC/2022-23, తేదీ: 09.02.2023. పనిపేరు: 5 పనులకు. GHMC సర్కిల్-2, ఉప్పల్ హబ్సిగూడ, వార్డు నం.8లో రవీంద్రనగర్ ఓపెన్ స్పేస్ వద్ద ట్రాఫిక్ సరఫరా కనెక్షన్, మరియు ఫైన్ లింక్ మెష్ ఫెన్సింగ్ టూల్ రూమ్ నిర్మాణం. GHMC, సర్కిల్-2, ఉప్పల్, చిలుకానగర్, వార్డు నం.7 సాయిరాంనగర్‌లో సి.సి.రోడ్డువేయుట. అంచనా మొత్తం: రూ.42.25 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 20.02.2023@ మ.03.00గం. అధికారి పేరు, చిరునామా:శ్రీ ఎల్.నాగేందర్ EE ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నం.2, GHMC. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.Tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.12447-PP/CL/Advt/1/2022-23 తేదీ: 10.02.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-2. ఉప్పల్, GHMC.



**IN THE COURT OF HON'BLE Xth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S. No. 54 of 2023**

Between:
**Dilip Hannurkar,** S/o Late Bhagwan Rao, aged about 70 years, Hindu, Occ: Retired Employee, R/o Flat No.2, Second Floor, #3-5-593/2, Vitalwadi, Hyderabad. ...Plaintiff

And

1. **Tahsildar,** Himayathnagar, Hyderabad
2. **All Concerned.** ...Defendants

To,
All Concerned.

Please take notice that the above Suit is filed for Declaring that the Plaintiff is the only legal heir of Late. Smt. Sumangala Hannurkar, who died on 14.10.2009. The same is posted for any objections of concerned persons and is posted to 22.02.2023 at 10.30 am, if any person or persons do not appear in person or through their counsel on the said date and time, the case will be heard and determined in their absence.

(By the Order of the Court, Dt: 07.02.2023)

**Sd/- G. UMESH**
**Advocate**
B1/3, Street No.2, Habsiguda, Jamai Osmania, Hyderabad-500007.
**Cell: 9030742594.**



**IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**O.S.No. 91 of 2023**

Between:
1. **Smt.Ammey Laxmi,** W/o. Late. Ammey Venkataiah, Aged about: 42 Years, Occ: Household,
2. **Ammey Trilok,** S/o. Late.Ammey Venkataiah, Aged about:21 Years, Occ: Student,
3. **Ammey Akash,** S/o. Late. Ammey Venkataiah, Aged about:16 Years, Occ: Student,

The plaintiff No.3 being minor represented by her natural guardian/mother i.e.Plaintiff No.1 All are R/o.Plot No.100, Chaityanya Nagar, BN Reddy Nagar, Vanasthalipuram, Ranga Reddy District. ...PLAINTIFFS

AND

1. **The Tahasidlar,** Balapur Mandal, Ranga Reddy District, At: Balapur.
2. **All Concerned** ...DEFENDANTS

To
All Concerned

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffsare the legal heir of deceased Late. Ammey Venkataiah, who died on 24-10-2012 in respect of the suit schedule property therein which is clearly shown hereunder. That the above suit posted on 08-03-2023 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever. then they may appear before the said Court on 08-03-2023 at 10:30 AM either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

**SUIT SCHEDULE PROPERTY**

All that the Piece and Parcel of the Open Land bearing Plot bearing No.306 in Survey Nos .78,81 to 58,admeasuring 200 Square Yards, Situated at Nadergul Village, Balapur Mandal (Old Sarrornagar Mandal), Ranga Reddy District bounded by: NORTH: Road. SOUTH: Plot No.291. EAST: Plot No.307. WEST: Plot No.305.

By Order of the Court
**M/S G. SUDHAKAR REDDY,**
**Advocates**
Plot No.131, Sairamnagar Colony, Champapet, Hyderabad-500079.,
**Cell No.9848470673**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**E.P.No.41 of 2008**
**in**
**O.S.No. 150 of 2000**

**BETWEEN:**
**State Bank of India (formerly S.B.B.J. Rep.by its Branch Manager Bellavista, Hyderabad, Telangana.** ... Decree Holder / Plaintiff
**AND:**
**M/s Vijaya Enterprises & others**
...Judgment Debtors/Defendants

Notice is hereby given to the general public that out of the attached immovable property bearing H.No. 2-2-485/B, 485/C & 487/D in Sy. No.1 Middle Mulgi of 3 Mulgies, having RCC roof situate at Amberpet, Hyderabad bounded by- North: Temple Property; South: Property of C.Rama Devi; East: RCC Road 18' wide; West: RCC road 28' wide will be sold in public auction by the orders of thisHon'ble Court on 27.02.2023at 10:30AM in the Court hall of Hon'ble I Senior Civil Judge, City Civil Court, Hyderabad.

**SCHEDULE PROPERTY**

A Portion of House bearing Municipal No.2-2-485/B, 485/C and 487/D in Survey No.1,Middle Mulgi of 3 Mulgies, having R.C.C. Roof over them and 3 rooms on the rear side of the said mulgies having roof of Cement sheets over them admeasuring in all 120.77 Sq.Yards equivalent to 101.44 Sq.Mtrs. situated at Amberpet, Hyderabad and bounded by: North: Neighbouring Mulgi, South:Neighbouring Mulgi, East: R.C.C.Road 18' Wide, West: R.C.C. Road of 28' Wide

The terms and conditions of the above auction may be ascertained from the Bailiff of this Hon'ble Court conducting auction.

**(BY ORDER OF THE COURT)**
**Smt. P.Viswajanani, Advocate**
**# 402, Kaizan Imperial Heights, Street No.2, Umanagar, Begumpet, Hyderabad-500016**



**IN THE COURT OF THE HONOURABLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT LB.NAGAR**
**O.S.NO.2047 OF 2022**

**Between:**
1.Smt.Puntikura Kalpana and Ors. **...Plaintiff**

**AND**

1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned **..... Defendants**

To,
All Concerned

**NOTICE**

Please take notice that, the Plaintiffs, Smt. Puntikura Kalpana & Ors. have filed a suit bearing O.S.No.2047 of 2022 on the file of the Hon'ble I Addl.Junior Civil Judge Cum V AMM R.R.Dist. At L.B.Nagar, to declare them as the Legal Heirs of Late Smt Yadalakshmi @ Lakshmamma. Please take notice that the said matter is posted to 18-01-2023 for appearance and counter, of any interested parties and they are hereby directed to appear either in person or through counsel along with related documents, if any, at 10.30A.M before the Hon'ble I Additional Junior Civil Judge, R.R.Dist. At L.B.Nagar on 24-02-2023, failing which the matter will be heard and decided exparte. **SCHEDULE OF PROPERTY:** All that the non-assessed house on plot No.42, Northern Part, Phase- II, in Sy.Nos.107, 113 and 114/1, admeasuring 100 Sq.Yards or 83.6 Sq.Mtrs, North: Plot No.43, South: Plot No.42 (Southern Part) East: Neighbours' Land West: 25'Road "Shivapuri Enclave",Situated at Boduppal Village and G.P., Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.

(By Order of the Hon'ble Court)
**Smt.SHILPA POLUPONGU**
Advocate.
Ayodhya Nagar Road No.5 Near Janapriya, Meerpet Balapur Cross Roads, Rangareddy District.
(Counsel for Palintiff)

## మహాశివరాత్రి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తాం : చైర్మన్ చంద్రారెడ్డి

**-బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానపత్రిక అందజేత**



**నాగారం ఫిబ్రవరి10,ప్రభాతవార్త :**
మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందిస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని చైర్మన్ చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డిలకు ఆహ్వాన పత్రికను దేవాలయం కమిటీ సభ్యులు అందజేశారు.ఈ నెల 15వ తారీకు నుండి కలుష హోమంతో ప్రారంభమై 20వ.తారీకు వరకు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని దేవాలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలకు గత సంవత్సరంలో దృష్టిలో పెట్టుకుని దేవాలయంలో పార్కింగ్ ,మంచినీరు,పారిశుధ్య సిబ్బంది తదితర సహాయక చర్యలు చేపట్టాలని చైర్మన్,కమిషనర్‌ను కోరారు. అనంతరం దేవాలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో 18వ.వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు,బర్ల భిక్షపతి ముదిరాజ్,కూరపాటి నాగేశ్వర రావు,వెంకటేశ్వర్లు,రాజ్యలక్ష్మి,కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణతో మహిళల ఆర్థిక అభివృద్ధి

**- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**



శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీసీ సంఘం కన్వీనర్.

**తాండూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
వృత్తి నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించ గలరని జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. తాండూరు పట్టణంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు, గ్రామీణ ఔత్సాహికుల సంస్థ(బిఐఆర్ఈడి) ఆధ్వర్యంలో 45రోజుల పాటు ఉచితంగా ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం బీసీ కమిషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మహిళలు శిక్షణ పొందుతున్న డిజైన్ వర్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయని అన్నారు. తాండూరులో ఉచిత ఎంబ్రాయిడరి శిణక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిక్షణ కేంద్రం నిర్వాహకురాలు సంధ్యారాణి, నాయకులు లక్ష్మణచారి, బస్వరాజ్, జుంటుపల్లి వెంకట్, రాము ముదిరాజ్, లక్ష్మణ్, ఉపేందర్, సురేందర్, సాయికుమార్, అనంతయ్య, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ద్వారా 2255 మందికి వైద్య పరీక్షలు

**క్యాంపు కో ఆర్డినేటర్**




రాజీవ్ గృహకల్ప కాలనీ 8 వ వార్డులో కంటివెలుగు వైద్యశిబిరంలో రోగులకు కంటీ పరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తలమిత్ అధికారి ఉమామహేశ్వరీ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలో గత 16 రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాల ద్వారా 2255 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వెలుగు క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పోచారం మున్సిపల్‌లోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని 8 వ వార్డులో 16 వ రోజున కంటి వెలుగు క్యాంపు కొనసాగింది. ఈ సందర్భంగా క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటి వరకు 2255 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 524 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. మరో 673 మందికి కంటి అద్దాలు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. అతి తొందరలోనే వీరికి కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచితంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపు నిర్వహణలో పాల్గొంటున్న వారిలో కంటి వైద్యనిపుణులు డాక్టర్ షకీరా బేగం, ఆప్తలమిత్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ఈ. స్వప్న, ఎఎన్ఎం. నాగమణి, రామేశ్వరీ, ఆశవర్కర్లు రజిత, నళిని, పద్మ, రజిత పాల్గొన్నారు.

## నేటి నుంచి గొట్లపల్లి శివాలయ జాతర మహోత్సవాలు

**పెద్దేముల్, పిబ్రవరి 10, ప్రభాతవార్త:**
ఈ నెల 11 నుంచి (నేటి) పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో శివాలయ జాతర మహోత్సవాలను జరుపనున్నట్లు ఆలయ ధర్మకర్త మల్లప్ప స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మల్లప్ప స్వామి మాట్లాడుతూ ఈ నెల 11 శనివారం ఉదయం 10 గంటలకు రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, హోమం, మద్యాహ్నాం 3 గంటలకు పార్వతి పరమేశ్వరుల గంగ స్నానం, రాత్రికి ఒగ్గు కథ, 12న ఆదివారం ఉదయం 6 గంటలకు అగ్ని గుండం, అభిషేకం, 9 గంటలకు బోనాలు, 11.30లకు శివ పార్వతుల కల్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. శివాలయ జాతర మహోత్సవాలలో పార్వతి పరమేశ్వరుల కల్యాణానికి హజరై స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుర్వ శేఖర్, మహిపాల్‌రెడ్డి, బసంతురెడ్డి, చంద్రప్ప, కిషోర్ గౌడ్, బంటు అంతప్ప, నర్సప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లప్ప స్వామి

# ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి

**-బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** దృఢ సంకల్పంతో పోటి పరీక్షల్లో ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాండూరు డివిజన్ బీసి స్టడీ సర్కిల్‌లో గ్రూప్ =3,4 శిక్షణ పొందిన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కమిషన్ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన తర్వాత నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు జోనల్ వ్యవస్థను తీసుకువచ్చి 95శాతం స్థానికులకే ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లక్ష 32 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 90వేల పోస్టులను భరీనత చేసేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.గ్రూప్=3,4 లో 10వేల ఐదు వందల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల పేదలకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు నిచ్చేందుకుగాను బిసి స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చి వివిధ అంశాల్లో నిపుణులైన వారిచే నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను సిద్ధం చేసి అందించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో రెండు బిసి స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జిల్లా కేంద్రంతో పాటు తాండూరు డివిజన్‌లో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకొని 95 మందికి పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోవడం సంతోషదాయకమని కమిషన్ సభ్యులు అన్నారు. తాండూరు ప్రాంతానికి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేసిన బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌కు శిక్షణ పొందిన తాండూర్ యువతి,యువకులు కృతజ్ఞతలు తెలిపారు.స్టడీ సర్కిల్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,డిబిసిడబ్ల్యు ఉపేందర్, అసిస్టెంట్ బిసిడబ్ల్యు భీమ్ రాజ్,బీస్టి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కిన కెసిఆర్

**-కాళేశ్వరం పేరిట కోట్ల రూపాయిలను దండుకున్నారు**
**-విద్యార్థులు అరిగోస పడుతున్న పట్టించుకునే వారే కరువు**
**-బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబరు ఉమారాణి**



బిజెపి తీర్థం పుచ్చుకుంటున్న కందనెల్లి గ్రామస్థులు

**పెద్దేముల్, పిబ్రవరి 10, ప్రభాతవార్త:**
తెలంగాణకు చెందవలసిన నీళ్ళు, నిధులు, నియామకాలు పక్క రాష్ట్రానికి తరలించి తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబర్ ఉమారాణి ఆరోపించారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ సమావేశంలో 300 మందితో శక్తి కేంద్రంను ప్రారంబించారు. బిజెపి జిల్లా ప్రధానకార్యద ర్శి ఉప్పరి రమేష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్ అధ్వర్యంలో కందనెల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి, రైల్వే బోర్డు మెంబర్ ఉమారాణి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంఇండ్లు, నిరుద్యోగ భృతి, రుణమాఫీ తదితర విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.కాళేశ్వరం పేరిట కోట్ల రుపాయిలను దండుకున్న కేసిఆర్, మరో మారు ఎన్నికలలో ఖర్చు పెట్టెందుకు సిద్దమవుతున్నారని విమర్శించారు. మన రాష్ట్రంలోని రైతులను పట్టించుకోకుండా పంజాబ్ రాష్ట్రంలో రైతులకు సహయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వసతి గృహలలో విద్యార్థులు అరిగోస పడుతున్న వారిని పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఓటును వజ్రాయుధంగా వాడుకొని బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, అసెంబ్లి కన్వీనర్ రజనికాంత్, మహీళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత, జిల్లా కార్యదర్శి సారా శంకర్ జీ, శక్తి కేంద్ర ఇంచార్జ్ శివరాజ్, సీనియర్ నాయకులు టి.నారాయన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు హరీష్ గౌడ్, శ్రీకాంత్, బిజెవైఎం నాయకులు భూమే నర్సింహ, విక్రమ్‌రెడ్డి, మహేష్, క్రిష్ణరెడ్డి, బూత్ అధ్యక్షులు సురేష్, నదేందర్, వంశి క్రిష్ణ, శ్రీనివాస్, వడ్డె రాజు, లక్ష్మప్ప, అరున్‌కుమార్, నవీన్ కుమార్, మారెపల్లి రాంచెందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎరుకలి శీను అరెస్టు

**-మేడ్చల్ పీఎస్‌లో 7 కేసులు, ఇతర పీఎస్‌లల్లో మరో 10 కేసులు**
**- కొంతకాలంగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు**

**మేడ్చల్, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త ః**
భూ కబ్జాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఓ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ని మేడ్చల్ పోలీసులు నినీ ఫక్కీలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్= యాప్రాల్ ప్రాంతంలో నివసించే కుతాడి శ్రీనివాస్ అలియాస్ ఎరుకలి శీను గతంలో రాజకీయ నాయకుడిగా చలామణి అయి బీఆర్ఎస్ పార్టీలో కూడ కీలక పాత్ర పోషిస్తున్నాడు. కాగ భూముల విషయంలో సెటిల్‌మెంట్లు చేయడమే కాకుండ కబ్జాలకు పాల్పడుతూ అమాయకులను బెదిరించి మోసం చేస్తున్నాడనే పేరుంది. మేడ్చల్ జిల్లాలోని జవహర్‌నగర్ మున్సిపాలిటితో పాటు మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలల్లో భూముల తగాదాల్లో వివాదం ఉండటమే కాకుండ ఆస్తులను కొని కబ్జాలకు పాల్పడుతూ కొంతమంది బెదిరిస్తున్నాడనే ఆరోపనలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు గతంలో ఇతనిపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఇతనిని అరెస్టు చేసేందుకు గాను సైబరాబాద్ కమిషనర్ అమనుతి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కాగా రెండు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న ఇతను సోదరుని కుమారుడి పెండ్లికి గురువారం హజరు కాగా కాపు కాసిన మేడ్చల్ పోలీసులు అతనిని పెండ్లి జరుగుతున్న కళ్యాణ మండపంలో సినీ ఫక్కీలో అరెస్టు చేశారు. మొదట శీను గ్యాంగ్ అతనిని అరెస్టు చేయకుండా అడ్డుకున్నప్పటికిని పోలీసులు తమ స్టైలులో అతనిని అరెస్టు చేశారు. ఈ సందర్బంగా సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు కేసులు, జవహర్‌నగర్‌తో పాటు అల్వాల్‌లో మరికొన్ని కేసులు ఇతనిపై ఉన్నట్లు, అతనిని ఎలాగైన పట్టుకోవాలనె ఉద్దేశ్యంతో గత కొంతకాలంగా పథకం వేసినట్లు ఆయన తెలిపారు. గతంలో శ్రీనివాస్‌పై పీడి కేసులు కూడ ఉన్నాయి. మేడ్చల్‌లో భూమి విషయంలో ఓ ప్రముఖుడిని బెదిరించిన కేసులో ఇతను జైలుకు కూడ వెళ్లివచ్చాడు. అయినా అతని తీరు మార్చుకోకుండా అమాయకుల భూములను కబ్జాలు చేస్తూ వారిని బెదిరించడమే కాకుండ దాడులు చేస్తాడనే ఆరోపనలు కూడ ఉన్నాయి. కాగా ఇతని కుమారుడు జవహర్‌నగర్ కార్పోరేటర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నాడు.

## ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు


**-చిట్లపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి**



చిట్లపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంబిస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు గ్రామసర్పంచ్ వెంకట్‌రెడ్డి అన్నారు.రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంబించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలోని అంతర్గత రోడ్డులను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఇదివరకు అంతర్గత రోడ్లు ద్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారని,రోడ్ల దుస్దితిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడంతో రూ.10 లక్షలు మంజూరీ చేయడం జరిగిందన్నారు.మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అంతేగాక రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ వివరించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రణాళికా బద్దంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్దులు బుగ్గయ్యగౌడ్,బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కేసీఆర్ తదితరులున్నారు.

## పట్టణంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు: చైర్‌పర్సన్



కరీంగూడ రోడ్డులో మట్టిపోయించి గుంతలకు మరమ్మత్తు పనులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్ శశికళ దేవేందర్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10, 16 వార్డుల పరిధిలోని కరీంగూడ రోడ్డులో పలుచోట్ల గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ స్పందించి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలపై పోయించి సమస్య పరిష్కారం చేశారు. పట్టణంలో పాత జాతీయ రహదారితో పాటు ఎదులాబాద్‌రోడ్డు, ఇతర చోట్ల మున్సిపల్ నుంచి నిధులు కేటాయించి బీటి వేయించి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. కరీంగూడరోడ్డులో తన సొంత డబ్బులు వెచ్చించి మట్టిని పోయించి గుంతలు పూడ్చి రోడ్డుపై గుంతల సమస్య లేకుండా చేయించామని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, నాయకులు బండారు రాందాస్, శ్యామల ముత్యాలు తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు


**-ఎస్సై రవిగౌడ్**



చిట్లపల్లి స్టేజీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,ఫిబ్రవరి 10ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ హెచ్చరించారు.శుక్రవారం హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి స్టేజీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్బంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్‌ను ధరించాలని,అలాగే ట్రిపుల్ రైడింగ్ చేస్తే జరిమానా విధిస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేగాక రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు విధిగా వాహనానికి సంభందించిన అన్ని దృవపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తు గమ్యస్దానాలకు చేరుకోవాలన్నారు.

## మేడ్చల్ అక్షర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం




జాబ్‌మేళాలో పాల్గొన్న వివిధ కంపనీల ప్రతినిధులు

**మేడ్చల్, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త ః**
మేడ్చల్ పట్టణంలోని అక్షర డిగ్రీ కళాశాల లో శుక్రవారం జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 30కి పైగా వివిద కంపనీలు పాల్గొన్న పాల్గొన్న ఈ మేళాలో 480 మంది అభ్యర్థులు హజరుకాగా 166 మంది ఎంపికయ్యారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. నిరుద్యోగులైన యువతీ యువకులకు అద్బుత అవకాశాలు కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ఈ మేళా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నారని, వారు ఉన్నత శిఖరాలను చేరుకునే విదంగా తమ శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్బంగా ఆయా కంపనీల ప్రతినిధులతో నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమం లో సీఈవో కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి, చైర్మెన్ భాస్కర్‌రావు, డీన్ నవీన్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రభాకర్, డైరెక్టర్లు చక్రదర్, చందు, ఏఓ శిల్ప పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత ఉంటుందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ సహిత నవగ్రహ, గ్రామనాభి శిల పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లో దేవుళ్లను ప్రతిష్టిస్తే ప్రజలందరూ సంతోషంగా ఉంటారన్నారు. ప్రతి ఒక క్కరు దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అనితాసురేందర్‌గౌడ్, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పాపారావు, గుడిమల్కాపూర్ మార్కెట్ మాజీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్, సాత ప్రవీణ్ కుమార్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో శరీర దారుఢ్యం పెరుగుతుంది



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
క్రీడలతో శరీర దారుఢ్యం పెరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గస్థాయిలో మన్నె లింగం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత చేడు వ్యాసనాలను బానిసలు కాకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొన్నాలని ఆకాంక్షించారు. కాగా 70జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయాలు రెండవ బహుమతి 50వేలు అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పాపారావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ రాజునాయక్, మండల బీసీసెల్ అధ్యక్షుడు మన్నెలింగం, బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

**-బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



నందిగామలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో జిల్లా కన్వీనర్ నర్సింహ్మా

**నందిగామ ఫిబ్రవరి10,ప్రభాతవార్త :**
ప్రజాస్వామ్యంలో విమర్శలు,ప్రతివిమర్శలు సర్వసాదరణమే కాని కావాలని ,ఉద్దేశపూర్వకంగా వాఖ్యాలు చేస్తూ మనోభావాలను దేబ్బతీస్తే చూస్తూ ఉరుకోమని రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం కన్వీనర్ బోమ్మగళ్ల నర్సింహ్మా హెచ్చరించారు.శుక్రవారం ఆయన నందిగామలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అర్హులను పక్కనబెట్టి,ఉన్నోళ్లకు దళిత బంధు,ఇచ్చారని ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆరోపించడంలో తప్పేముందని అన్నారు.లేనోళ్లకు దళితబంధు ఇవ్వాలని,మాజీ సర్పంచ్‌గా,ఎంపిటిసిగా,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడిగా కొమ్ముకృష్ణ దళితుల పక్షపాతిగా మాట్లాడే హక్కు లేదా? అన్ని ప్రశ్నించారు.అన్నదమ్ములా ఉన్న దళిత కుటుంబాల్లో రాజకీయాల పేరుతో చిచ్చురగిల్చోద్దని హితువుపలికారు.గరీబీ హటావో పథకంతో కూడు,గూడు,గుడ్డ నివ్వడమే కాకుండా దళితులకు ప్రభుత్వ భూములిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలను కించపరిచే వాఖ్యలు చేసి మా పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తామని,గ్రామ అభివృద్ధికి వ్యతిరేకులం కామన్నారు.ఈ సమావేశంలో నందిగామ మండల ఎస్సిసెల్ అధ్యక్షుడు ఉమ్మెంతాల అంతయ్య,కాంగ్రెస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బాలమణి,కాంగ్రెస్ నాయకులు చెన్నగళ్ల యాదగిరి,శివ్వగల్ల సుమన్ ,సప్పిడి మహేశ్,తదితరులున్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



నూతన అధ్యక్షునికి నియామక పత్రాలను అందజేస్తున్న అనంతయ్య

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 10,(ప్రభాతవార్త):** మండలంలోని ఆయా గ్రామాల నాయకులు బిఎస్పి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైసగళ్ల అనంత య్య అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో బీఎస్పి నూతన సెక్టార్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దేపల్లి నర్సింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో బాధ్యతలు తీసుకున్న వారు గ్రామంలో పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల సాధనం కోసం తమ పార్టీ నాయకులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అడ్వైజర్ బాలయ్య, రాధకృష్ణ, యాదయ్య, యాదయ్య, సాయిలు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 10,(ప్రభాతవార్త):**
ఆంగ్లపదజాల పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్లాస్ మెట్ క్లబ్ వారు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి జూనియర్ విభాగం, 8వ తరగతి భారత్ తేజ సినియర్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. వీరిద్దకి క్లాస్ మెట్ క్లబ్ వారు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులుగుప్త, హన్స్ద్దీన్, శంకరయ్య, శంకర్ నాయక్, రాజునాయక్, కిషన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి బహుమతులు అందజేస్తున్న క్లాస్ మెట్ క్లబ్ సభ్యులు